# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శుక్రవారం
23.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)




మానసాని కృష్ణా రెడ్డి



చదవండి..చదివించండి
నిఖార్సయిన పత్రిక
9618616110
8074124190


## కేటీఆర్‌కు సిట్ పిలుపు

### ఫోన్‌ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని ఆదేశం



**ఫోన్‌ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావును విచారణకు పిలిచారు. ఈ మేరకు గురువారం నందినగర్‌లోని కేటీఆం నివాసంలో నోటీసులు ఇచ్చారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్‌లోని ఏసీపీ కార్యాలయంలో సిట్ విచారణకు హాజరుకావాలని ఆదేశించారు.**

### నేడు సిట్ విచారణకు కేటీఆర్

కేటీఆర్ శుక్రవారం సిట్ విచారణకు హాజరుకానున్నారు. ఆయన మాజీ మంత్రి హరీశ్‌రావుతో కలిసి నార్సింగిలోని తన నివాసం నుంచి ఉదయం 9 గంటలకు బయలుదేరి, 9:30 గంటలలోపు తెలంగాణభవన్‌కు చేరుకుంటారు. అనంతరం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్తారు.

**హైదరాబాద్, జనవరి 22 :** ఫోన్‌ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావును విచారణకు పిలిచారు. ఈ మేరకు గురువారం నందినగర్‌లోని కేటీఆం నివాసంలో నోటీసులు ఇచ్చారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్‌లోని ఏసీపీ కార్యాలయంలో సిట్ విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. ఇదే కేసులో ఇటీవల హరీశ్‌రావును విచారించిన సిట్ అధికారులు ఇప్పుడు కేటీఆర్‌కు కూడా నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది.పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నం. 243/2024 యూ/సెక్షన్ 166, 409, 427, 201, 120 (బి) ఆర్‌డబ్ల్యూ 34 ఐపీసీ; సెక్షన్ 3 ఆఫ్ పీడీపీపీ యాక్ట్; సెక్షన్ 65, 66, 66 (ఎఫ్)(1)(బి)(2) 70 ఆఫ్ ఐటీయాక్టు కింద స్పెషల్ సిట్ విచారణాధికారి పీ వెంకటగిరి (మిగతా 13లో..)

## డైవర్షన్ కోసమే నోటీసు డ్రామా

- బొగ్గు కుంభకోణంపై సరైన సమాధానం చెప్పలేకే వేధింపులు
- ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తున్నందుకే నాకు, కేటీఆర్‌కు సిట్ నోటీసులు
- ప్రజల దృష్టిని మళ్లించేందుకే సీఎం రేవంత్‌రెడ్డి కుట్ర రాజకీయాలు
- ఆయన బావమరిది కుంభకోణంపై దేశవ్యాప్తంగా చర్చ: హరీశ్ రావు

13



**ఎన్ని నోటీసులు ఇచ్చినా,కాంగ్రెస్ పార్టీని ఎండగడతాం**

## విజయ్‌కు విజిల్, కమల్ హాసన్‌కు టార్చిలైట్ గుర్తు



**చెన్నై, జనవరి 22:** నటుడు విజయ్‌కు చెందిన తమిళగ వెట్రి కజగమ్(టీవీకే) పార్టీకి రానున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల సంఘం విజిల్‌గుర్తును కేటాయించింది. మరో నటుడు కమల్‌హాసన్‌కు చెందిన మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీకి బ్యాటరీ టార్చ్‌ను కేటాయించింది. రెండు పార్టీలకు కేటాయించిన ఉమ్మడి చిహ్నాలను వేరే ఇతర అభ్యర్థులెవరికీ కేటాయిం చమని ఎన్నికల సంఘం తెలిపింది. ఈ అసెంబ్లీ లేదా లోక్‌సభ ఎన్నికలకు మాత్రమే వినియోగించు కోవాలని పేర్కొన్నది.

## ఆగస్టు 30న నీట్-పీజీ




**న్యూఢిల్లీ :** నేషనల్ బోర్డ్‌ఆఫ్‌ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నీట్-పీజీ 2026, నీట్-ఎండీఎస్ 2026 తాత్కాలిక షెడ్యూల్‌ను ప్రకటించింది. దీని ప్రకారం, నీట్-ఎండీఎస్ మే 2న జరుగుతుంది. నీట్-పీజీ ఆగస్టు 30న జరుగుతుంది.ఇవి కంప్యూటర్ బేస్డ్ పరీక్షలు. ఈ పరీక్షలు దేశవ్యాప్తంగా సజావుగా జరిగే విధంగా పరీక్షా కేంద్రాలను నిర్ణయిస్తారు. నీట్-ఎండీఎస్‌కు ఇంటర్న్‌షిప్ పూర్తికావడానికి కటాఫ్ డేట్ మే 31, నీట్-పీజీకి ఇంటర్న్‌షిప్ పూర్తి కావడానికి కటాఫ్ డేట్ సెప్టెంబర్ 30.

## మున్సి పోల్స్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

**హైదరాబాద్, జనవరి 22:** రాష్ట్రంలో 166 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు త్వరలో జరుగనున్న ఎన్నికల కోసం కలెక్టర్లు పకడ్బందీ ఏర్పాట్లుచేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని ఆదేశించారు. హైదరాబాద్‌లోని తన కార్యాలయం నుంచి గురువారం ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలోని ఎనిమిది జిల్లాల కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్‌నిర్వహించారు. ఎన్నికల కోసం ముందస్తు ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. టీ-పోల్ సాఫ్ట్‌వేర్‌ద్వారా పోలింగ్‌స్టేషన్ల వారీగా ఓటర్ల జాబితాను మ్యాప్ చేయడం పై దిశానిర్దేశం చేశారు. బ్యాలెట్ బాక్సుల నిల్వ, అవస రమైన పోలింగ్ సిబ్బంది లభ్యతను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలు, ఓట్ల లెకింపు కేంద్రాల్లో వెబ్ కెమెరాల ఏర్పాటుపై అధికారులతో ప్రత్యేకంగా చర్చించారు.



## నైనీ టెండర్లపై అధ్యయనానికి సాంకేతిక కమిటీ

**టెండర్ రద్దుకు కారణాలు, సింగరేణి నిబంధనలపై విశ్లేషణ**

**మూడు రోజుల్లో నివేదికకు కేంద్రం ఆదేశం**

**న్యూఢిల్లీ, జనవరి 22:** ఒడిశాలోని నైనీ బొగ్గు గని టెండర్ల వ్యవహారంలో అవకతవకల ఆరోపణల నేపథ్యంలో అధ్యయనం చేసేందుకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఇద్దరు అధికారులతో సాంకేతిక కమిటీ వేసింది. టెండర్ నోటిఫికేషన్ రద్దుకు గల కారణాలు.. సింగరేణి విధించిన టెండర్ నిబంధనలను విశ్లేషించి మూడు రోజుల్లో నివేదికను సమర్పించాలని ఈ కమిటీని ఆదేశించింది. ఈ మేరకు బొగ్గు మంత్రిత్వశాఖ కార్యదర్శి ప్రదీప్‌రాజ్ నయన్ ఉత్తర్వులు జారీ చేశారు. నైనీ టెండర్ నోటిఫికేషన్ రద్దు వెనక గల కారణాలను క్షుణ్ణంగా పరిశీలించాలంటూ కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాలతో ఆయన చర్యలు చేపట్టారు.

# వాహనాలను బాధ్యతతో నడపాలి

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వేములవాడలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు**

**హాజరైన జిల్లాఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లాఎస్పీ మహేష్ బి గితే**

**ఆటోలతో పట్టణంలో అవగాహన ర్యాలీ**

**వాస్తవం : వేములవాడ**

ప్రతీ వాహనదారుడు తమ వాహనాన్ని భద్రంగా, బాధ్యతతో నడపాలని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల కార్యక్రమాన్ని వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్‌లో గురువారం జిల్లా రవాణా శాఖా ఆద్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్,జిల్లా ఎస్పీ మహేష్ బి గితే హాజరై ప్రారంభించారు. ట్రాఫిక్ సిగ్నల్ రంగులలాగా సిద్ధం చేసిన బెలూన్లను,శాంతి కపోతాలను ఎగురవేసారు. రోడ్డు భద్రతకు సంబంధించిన స్టికర్లను వాహనాలకు అతికించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమని స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదంలో ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే ఆ కుటుంబం చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని వివరించారు. ప్రతి వాహనదారుడు ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. ట్రాక్టర్ డ్రైవర్లు జాగ్రతగా నడపాలని పేర్కొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా వేములవాడకు వచ్చే రహదారులకు మరమ్మత్తు చేయిస్తున్నామని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోవాలని, హెల్మెట్ ధరించని వారికి పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా పెట్రోల్ పోయవద్దని కోరారు. శివరాత్రి సందర్భంగా ఆటో డ్రైవర్లు వివిధ ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికులు, భక్తులను క్షేమంగా గమ్యం చేర్చాలని సూచించారు. అనంతరం జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వాహనాలు అతివేగంగా నడపవద్దని, మొబైల్ చూస్తూ వాహనాలు నడపవద్దని, స్కూల్ ఆటోల్లో పరిమితికి మించి విద్యార్థులను తీసుకువెళ్ళవద్దని సూచించారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారులు, ఆటో వారికి ఇబ్బంది అవుతుందని తెలిపారు. నో హెల్మెట్.. నో పెట్రోల్ జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పిలుపునిచ్చారు. బ్లాక్ స్పాట్స్ గుర్తించి నివారణకు కృషి చేస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని మొదటి గంటలో దవాఖనకు తరలించిన వారికి రహవీర్ పథకం కింద రూ. 25 వేల ఆర్థిక సహాయం అందిస్తామని వెల్లడించారు. జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ... హై స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. పరిమితికి మించి ప్రయాణీకులను వాహనాల్లో తీసుకువెళ్ళవద్దని సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల, రోడ్డు ప్రమాదాల సమాచారం ఆటో డ్రైవర్లు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, వేములవాడఆర్ డి ఓ రాధాభాయి, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, ఎంవిఐ వంశీధర్, ఆర్టీఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాకేశ్, సిరిసిల్ల, వేములవాడ డిపో మేనేజర్లు ప్రకాష్ రావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.






## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అరైవ్ అలైవ్ కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా జిల్లా పోలీస్ కమిషనర్ రేష్మ పెరుమాళ్**



**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

గజ్వేల్ స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఐక్యుఏసి ఆధ్వర్యంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ కమల క్రిస్టియాన అధ్యక్షతన అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ రేష్మ పెరుమాళ్ విచ్చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. స్థానిక గజ్వేల్ ఎసిపి నరసింహులు మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం యొక్క ప్రాధాన్యతను వివరించారు. వీరు చెప్పిన జాగ్రత్తలను పాటిస్తూ తోటి వారికి అవగాహన కల్పించాలని ఇంచార్జ్ ప్రిన్సిపల్ కమల క్రిస్టియానా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె. ఉమారాణి, ఐక్యుఏసీ కన్వీనర్ ఎంఎం లక్ష్మి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## వైద్య సేవల నాణ్యత పెంచడంపై దృష్టి సారించాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ**

**వాస్తవం : వేములవాడ**

ప్రభుత్వ వైద్యశాలానికి వచ్చే పేషెంట్లకు అందించే వైద్య సేవల్లో నాణ్యత పెంచడంపై దృష్టి సారించి, పారదర్శకమైన వైద్య సేవలు అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ పట్టణం తిప్పాపూర్ లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని గురువారం జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్, అత్యవసర విభాగం, డీఈఐసీ తో పాటు ఇతర విభాగాలను సందర్శించారు. ఆసుపత్రికి రోజూ వచ్చే పేషెంట్ల సంఖ్య, అత్యవసర సేవల నిర్వహణ, ప్రసూతి విభాగంలో జరుగుతున్న డెలివరీల వివరాలపై వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, గర్భిణీ మహిళలకు మెరుగైన ప్రసూతి సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో ఉన్న ఆడియోమెట్రిక్ మెషిన్‌ను,అందుబాటులో ఉన్న వైద్య పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని,వైద్యులు,సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో ఆసుపత్రిలో ఆర్ఎంఓ డాక్టర్ రవీందర్, సివిల్ సర్జన్ డాక్టర్ పెంచలయ్య, తదితరులు ఉన్నారు.



## క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్ పోటీలు

**వాస్తవం : దౌల్తాబాద్**

గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసి వారికి ప్రోత్సాహం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తోందని ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడల ద్వారా యువతలో శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసం పెరుగుతాయని, క్రమశిక్షణతో పాటు పోటీతత్వం అలవడుతుందని అన్నారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని యువతకు సూచించారు. సీఎం కప్ ద్వారా గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులకు వేదిక లభిస్తుందని,ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయిలో రాణించాలని కోరారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన సూచించారు.



# నూతన గ్రామపంచాయతీ పాలకవర్గానికి అభినందన

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం జోగాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఇటీవల గ్రామపంచాయతీ ఎలక్షన్స్‌లో ఎన్నికైన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు గురువారం ఆత్మీయ అభినందన సభను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యెలిగేటి శ్రీలత,ఉపాధ్యాయ బృంధం ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయురాలు యెలిగేటి శ్రీలత మాట్లాడుతూ..నూతనంగా ఏర్పడ్డ పాలకవర్గ సభ్యులు పాఠశాల మీద ప్రత్యేక శ్రద్ధ వహించగలరని, గ్రామంలో ఉన్న బడి ఈడు పిల్లలందరు ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా చొరవ చూపించాలని, విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ షహనాజ్ షమీర్ మాట్లాడుతూ..ఈ పాఠశాలకు మా వంతు సహకారం ఎల్లవేళలా అందిస్తామని



తెలియజేశారు.మా మా పిల్లల్ని ఇదే పాఠశాలలో చేర్పించామని,రానున్న రోజుల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గంట మల్లేశం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమరబండ సాయి,గ్రామపంచాయతీ కార్యదర్శి కె మారుతి,వార్డు సభ్యులు గద్దరాశి రాజు, ఓల్లం లావణ్య- తిరుపతి,గొల్లపల్లి నారాయణ,పల్లి ప్రశాంత్,చక్రాల మంగ, అమర బండ రమ్యశ్రీ-జలంధర్, టేకుమల్ల రేణుక,ముద్దాల ప్రవీణ్,చింతం రాధా శంకర్ ఉపాధ్యాయులు ఎడ్ల కిషన్, పాము వెంకటేశ్వర్లు, గుడిపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపహాడ్‌లో ఎగిరిన గులాబీ జెండా

**మున్సిపల్ ఎన్నికల్లో బిఆర?స్ విజయం ఖాయం**

**8 వ వార్డు బిఆరస్ అధ్యక్షులు సింగరమైన నాగరాజు**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ 8వ వార్డులో వార్డు అధ్యక్షుడు సింగ రమైన నాగరాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆ విష్కరణ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎనిమిదవ వార్డు ఇన్చార్జ్ పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, రాయవరం సర్పంచ్ రమేష్ గౌడ్, చిన్న కృష్ణాపురం మాజీ సర్పంచ్ కే కనకయ్య,రాయవరం మాజీ సర్పంచ్ గణేష్, సీనియ ర్ నాయకులు గౌటి సంపత్,రిప్పల స్వామి,అంబటి బా లచందర్ గౌడ్,గ్రామ మాజీ జెడ్పిటిసి రాములు మాజీ సర్పంచ్ మల్లేశం గౌడ్,తాజా మాజీ సర్పంచ్ నంద్య, బి ఆర?స్ పార్టీ సీనియర్ నాయకులు కనకయ్య, కొమ్ము నరేష్ యాదవ్ గుగ్గులోతు శివకుమార్ తదితరులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ... రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గజ్వేల్ చైర్మన్ పీఠాన్ని మరోసారి బిఆర్ఎస్ కైవసం చేసుకో బోతుందని ధీమా వ్యక్తం చేశారు.



గజ్వేల్ నియోజకవ ర్గంలో జరిగిన అద్భు తమైన అభివృద్ధి కేవలం కేసీఆర్ హయాంలోనే సాధ్య మైందని, ఈ అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కి కానుకగా ఇవ్వాల ని ప్రజలకు పిలుపునిచ్చారు. కాం గ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చి రెండు ఏళ్లు గడిచినా, రాష్ట్రంలో అభివృ ద్ధి ఎక్కడ వేసిన గొం గడి అక్కడే అన్న చందంగా ఉంది. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచి పోయింది. కాం గ్రెస్ వైఫల్యాలను గమనిస్తున్న ప్రజలు, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెబుతారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

**స్నేహితునికి అండగా నిలిచిన**

# తోటి స్నేహితులు



**వాస్తవం మోత్కూర్**

స్నేహితుని తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా తోటి స్నేహి తులు అండగా నిలిచారు.మోత్కూరుకు చెందిన నిలిగొండ సుధాకర్ తండ్రి పక్కీరు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మోత్కూర్ హైస్కూల్ 2005-06 ఎస?స్ సీ బ్యాచ్ స్నేహితులు తలాకొంత వేసి రూ.20 వేలు సేకరించారు. గురువారం స్నేహితులు సుధాకర్ కుటుంబాన్ని పరామర్శిం చి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు కూరెళ్ల రాజశేఖర్, బీసు వెంకటేష్, ఎడ్ల యాకు, కొత్తపల్లి రాజు, బుర్ర మధు, గుంటి ఉపేందర్, మల్లెపాక నరేష్,గుమిడెల్లి పరశురాములు, అన్నెపురెడ్డి క్రాంతి కుమార్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పిఎం శ్రీ పాఠశాలకు విద్యార్థులు వచ్చేలా అవగాహన

**నూతన హంగులతో ప్రీ ప్రైమరీ విద్యాలయాలు సిద్ధం**

**ఆకట్టుకుంటున్న చిత్రాలు, పెయింటింగ్**

**స్తంభంపల్లి పి ఎం శ్రీ పాఠశాలను సందర్శించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

చిన్నారి బాలలు బడికి ఆనందంగా వచ్చేల వారికి పాఠ్యాంశాలపై అవగాహన కలిగేలా తీర్చిదిద్దారు.పీఎం శ్రీ లో భాగంగా సమగ్ర శిక్ష కింద జిల్లాలోని పలు విద్యాలయాల్లో ప్రీ ప్రైమరీ సెక్షన్లు మంజూరు అయ్యాయి. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు జిల్లాలోని బోయిన పల్లి మండలంలోని స్తంభంపల్లిలో ప్రీ ప్రైమరీ విద్యాలయానికి నూతన హంగులతో సిద్ధం చేశారు.ప్రాథమిక విద్య అంశాలపై అవగాహన వచ్చేలా వివిధ రంగులతో చిత్రాలు, పెయింటింగులు, ఫర్నిచర్‌ఆకట్టుకుంటున్నాయి.ఈ సందర్భంగా ఆ విద్యాలయాన్ని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం సందర్శించారు. పిల్లల ఫ్రెండ్లీ చిత్రాలు, పెయింటింగ్ లు, ఫర్నిచర్ ఏర్పాటు చేయగా జిల్లాఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు.



ఎందరు విద్యార్థులు చదువుతున్నారు? ఏమి ఏమి నేర్పిస్తున్నారో ఆరా తీశారు. నూతనంగా అందుబాటు లోకి వచ్చిన వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్ర???వాల్ సూచించారు. విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని పదమూడు మండలాల్లో ప్రీ ప్రైమరీ తరగతులు కొనసాగు తున్నాయని,అనంతరం అదే ఆవరణలోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. సైన్స్ కు సంబంధించిన పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. వార్షిక పరీక్షలకు ప్రణాళిక ప్రకారం సిద్ధం కావాలని సూచించారు. ఈ స్కూల్లో విద్యార్థుల అడ్మిషన్ లు పెంచేలా కృషి చేయాలని టీచర్ లను



ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ వినోద్ కుమార్, తహసిల్దార్ నారాయణరెడ్డి,ఎంపీఓ శ్రీధర్,డీఈఓ కార్యాలయ అధికారి శైలజ, సర్పంచ్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# మద్నూర్ మండల మహిళా సమాఖ్య (ఐకేపీ) సమావేశం

## రెండు రోజుల శిక్షణకు శ్రీకారం

**వాస్తవం : మద్నూర్**





కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల మహిళా సమాఖ్య (ఐకేపీ) ఆధ్వర్యంలో ఈరోజు మండల స్థాయి మహిళా సమాఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం నిర్వహణ విధానం,సమాఖ్య పనితీరును సమగ్రంగా తెలుసుకునే ఉద్దేశ్యంతో సీనియర్ సి.ఆర్.పి లు పి. శ్రీలత మరియు సీహెచ్ అనూరాధ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. మొదటి రోజున మండల సమాఖ్య సమావేశం ఎలా జరుగుతుందో పరిశీలించి,సమావేశ నిర్వహణలోని బలాబలాలను గుర్తిస్తారు. రెండవ రోజున మొదటి రోజు సమావేశంలో గమనించిన అంశాల ఆధారంగా శిక్షణను అందించనున్నారు. ఈ శిక్షణలో ముఖ్యంగా సమావేశంలో కూర్చునే విధానం,అజెండాలో ఉండవలసిన అంశాలు, సబ్ కమిటీల ఏర్పాటు, బ్యాంక్ లింకేజ్ విధానం, స్త్రీ నిధి బకాయిల రికవరీలో కమిటీల పాత్ర వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, కార్యదర్శి సవిత, కోశాధికారి లక్ష్మి, వివిధ గ్రామ సంఘాల అధ్యక్షులు, ఐకేపీ ఏపీఎం జగదీష్ కుమార్, సీసీలు రాములు, సంగీత, రాజశ్రీ, సుమిత్ర, అనిల్, మండల సమాఖ్య అకౌంటెంట్ నర్సింగ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం మహిళా సమాఖ్యల బలోపేతానికి దోహదపడుతుందని పాల్గొన్నవారు తెలిపారు.

### ఉపాధి హామీ పథకంపై

# కాంగ్రెస్ అవగాహన కార్యక్రమం



**వాస్తవం : కాటారం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మగాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం పై గ్రామస్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి, ఉపాధి హామీ కూలీలకు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై వివరించారు. అనంతరం ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ– కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోడీ గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కల్పించే పథకాన్ని నిర్వీర్యం చేస్తూ తీవ్ర అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చింతకాని, బయ్యారం గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించి అవగాహన కల్పించారు. యూపీఏ ప్రభుత్వం నిరుపేదలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన ఈ పథకాన్ని బీజేపీ ప్రభుత్వం మార్పులు చేసి రాష్ట్రాలపై భారంగా మోపుతోందని, ఫలితంగా ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం జరుగుతోందని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. ఈ కార్యక్రమంలో చింతకాని సర్పంచ్ రెవెళ్లి పద్మ--సమ్మయ్య, బయ్యారం సర్పంచ్ ఇనుగాల లింగయ్య, ఉప సర్పంచులు రాకేష్, శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దబ్బెట రాజేష్, చిన్నాల బ్రహ్మారెడ్డి, భాస్కర్, సత్తయ్య, బయ్యారం గ్రామశాఖ అధ్యక్షులు జాగిరి రాజబాపు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## సర్పంచ్ అనురాధ రమేష్

**వాస్తవం : దౌల్తాబాద్**



గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని దౌల్తాబాద్ గ్రామ సర్పంచ్ అనురాధ రమేష్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో బాలాజీ న్యూరో హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు పెద్ద ఆసుపత్రులకు వెళ్లడం ఆర్థికంగా, రవాణా పరంగా కష్టంగా మారుతున్న నేపథ్యంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల భవిష్యత్తులో తీవ్ర అనారోగ్యాల నుంచి బయటపడవచ్చని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు బీపీ,షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలు పొందడం అభినందనీయమని సర్పంచ్ పేర్కొన్నారు. ప్రభుత్వంతో పాటు ప్రైవేటు ఆసుపత్రులు కూడా సామాజిక బాధ్యతతో గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సేవలు అందించడం శుభపరిణామమని,భవిష్యత్తులో మరిన్ని వైద్య శిబిరాలను నిర్వహించేందుకు గ్రామపంచాయతీ తరఫున సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### మల్లన్న స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న

# తోటకూర వజ్రేష్ యాదవ్



**మేడిపల్లి : వాస్తవం**

మేడ్చల్ నియోజకవర్గం ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని మాజీ ఎంపీటీసీ సలేంద్ర కుమార్ నివాసంలో నిర్వహించిన మల్లన్న స్వామి వారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,మల్లన్నస్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి స్వామివారి ఆశీస్సులు పొందిన వజ్రేష్ యాదవ్, ప్రజలందరికీ శాంతి,సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపేట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రవల్లి విఘ్నేశ్వర్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**వాస్తవం : మోత్కూర్**




మాటూరి బాలరాజు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గురువారం మోత్కూర్ సిపిఎం పట్టణ కమిటీ సమావేశం కూరేళ్ళ నర్సింహ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించే ఎర్రజెండా బిడ్డలను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా మున్సిపాలిటీలలో పరిపాలన అత్తవస్తంగా ఉందని మున్సిపాలిటీలకు సొంత భవనాలు చెత్త డంపింగ్ యార్డులు లాంటి కనీస వసతులు లేకుండా మున్సిపాలిటీలు ప్రజలకు ఎలా సేవలు అందిస్తాయని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. నిరంతరం ప్రజల కోసం శ్రమించే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన అన్నారు. తమ సొంత ప్రయోజనాల కోసం ఎన్నికలప్పుడు డబ్బు మద్యం కులం అనే సంకుచిత మనసుతో రాణించాలని చూసే నాయకులకు ఓటుతో గుణపాఠం చెప్పాలని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ అన్ని మున్సిపాలిటీలలో తమకు ప్రాతినిధ్యం వహించే విధంగా పోటీ చేస్తుందని ఎర్రజెండా బిడ్డలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల పైన ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు,పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, భవన కార్మిక సంఘం జిల్లా నాయకులు కూరేళ్ళ నర్సింహా,కూరపాటి రాములు,గుండు లక్ష్మి, మన్నెబోయిన అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన
వాస్తవం డిజిటల్ పత్రిక
ఆర్ఎన్ఐ అనుమతులున్న
జనోదయ ప్రింట్ పత్రికలకు
రాజకీయ,
ఆర్థిక,సామాజిక,సాహిత్య
వ్యాసాలతోపాటు
ఇతర వార్తల కవరేజీ
సమాచారాన్ని పంపడానికి
ఆహ్వానం
8074124190
9618616110







మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy

# వేలాల జాతరకు వేళాయనే

మహాశివరాత్రికి ముస్తాబవుతున్న... మరమ్మతులు షురూ

వాస్తవం : జైపూర్



చెన్నూరు నియోజకవర్గం మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండలం వేలాల గ్రామంలో వందల సంవత్సరాల క్రితం ప్రత్యక్ష దైవంగా పవిత్ర గోదావరి నది తీరాన వెలసిన శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని సందర్శించి,స్వామి వారి కృపాకటక్షాలు పొందదానికి,భక్తుల కోరికలు తీర్చి వారికి కొంగుబంగారం అందించే కొండంత దేవుడు.శ్రీ వేలాల మల్లికార్జున స్వామి జాతర,రానున్న ఫిబ్రవరి మాసం"మహాశివరాత్రి" సందర్భంగా..14,15 ,16 తేదీలలో ఎంతో అంగ-రంగ వైభవంగా ..దాదాపు మూడు లక్షల మంది భక్తుల కోలా హాలంతో,దైవ దర్శనం పొందుతారు. కేవలం మంచిర్యాల జిల్లా నుండే కాకుండా.. చుట్టుపక్కల జిల్లాలైన పెద్దపల్లి, కరీంనగర్ ,ఆసిఫాబాద్,భూపాల్ పల్లి నుండి కూడా..భక్తులు లక్షలాది మంది వస్తారు. జాతరకు సందర్భంగా తెలంగాణలోని గోదావరిఖని ,కరీంనగర్, ఆసిఫాబాద్, భూపాల్ పల్లి,మంచిర్యాల ఆర్టీసీ డిపోల నుండి ప్రత్యేక వేలాల జాతర బోర్డుతో బస్సు సౌకర్యం కూడా కల్పిస్తారు .దాదాపు మంచిర్యాల జిల్లాలోని అన్ని మండలాల నుండి భక్తులు వస్తున్న సందర్భంగా..గురువారం రోజున భక్తుల సౌకర్యం కోసం జాతర ప్రాంగణంలో..పార్కింగ్ స్థలాన్ని గుర్తించారు.ఈ కార్యక్రమంలో.. వేలాల గ్రామ సర్పంచ్ దేగ స్వప్న -నాగేష్,ఉప సర్పంచ్ సుందిళ్ళ.రాజలింగు,వార్డు సభ్యులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్,గ్రామ పెద్దలు,పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మైనార్టీ రెసిడెన్సి పాఠశాల ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరణ



### మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యే లక్ష్యం

### ప్రిన్సిపల్ ఉరూస ఫాతిమ

వాస్తవం: తంగళ్లపల్లి

తంగళ్ళపల్లి మండలంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన మైనార్టీ విద్యాలయాల ప్రవేశాల పోస్టర్?ను గురువారం పాఠశాల ప్రిన్సిపల్ ఉరూస ఫాతిమ మజీద్ కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఉరూస ఫాతిమ, సిరిసిల్ల మజీద్ కమిటీ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సమీలు మాట్లాడుతూ...మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక బోధనా పద్ధతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల సేవలు అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం మైనార్టీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలను బలోపేతం చేస్తోందన్నారు. విద్యతో పాటు ఉచిత వసతి, భోజనం, పుస్తకాలు, ఇతర మౌలిక వసతులు అందిస్తున్నామని పేర్కొన్నారు. అర్హత గల మైనార్టీ విద్యార్థులు నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.అనంతరం పవిత్ర గ్రంథం అయినఖురాన్ గ్రంథాన్ని పూర్తిగా పఠించిన విద్యార్థులకు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా సన్మానించారు. విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సదర్ మస్జిద్ కమిటీ సభ్యులు సంయుద్దీన్,మాజీ సదర్,ఎస్ కె.యూసఫ్,పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది,తల్లిదండ్రులు.పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ఆర్టీసీ
## ఎలక్ట్రిక్ బస్సు ప్రమాదంలో వ్యక్తి మృతి



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామానికి చెందిన అనంతయ్య అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వెనుక నుంచి ఆర్టీసీకి చెందిన ఎలక్ట్రిక్ బస్సు ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో అనంతయ్య కాలు నుజ్జునుజ్జు కాగా,తలకు తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ఆయనను ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.క్షతగాత్రుని హాస్పటల్లో తరలించగా మృతి చెందాడు దోమల గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.పోలీసులు దర్యాప్తుజరుపుతూ కేసు నమోదుచేశారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను వేగవంతం చేయాలి

జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి



వాస్తవం : దౌల్తాబాద్

ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి అన్నారు. గురువారం దౌల్తాబాద్,దొమ్మాట,ముబారస్ పూర్ రైతు వేదికలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీఎం కిసాన్, ఎరువుల బస్తాలు,పంట దిగుబడి కొనుగోళ్లకు మద్దతు ధర పంట రుణాల వంటి పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ కీలకమని తెలిపారు. రైతులు ప్రభుత్వ పథకాలు పొందడానికి వీలుగా తమ భూమి వివరాలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ఒక రైతు కూడా రిజిస్ట్రేషన్ నుంచి తప్పిపోకుండా గ్రామస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తూ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలన్నారు.రైతులు కూడా నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక ఏడిఏమల్లయ్య,ఏవో సాయికిరణ్,ఏఈవోలు సంతోష్,రజనీకాంత్,నరేష్ రెడ్డి, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి ఆటో బోల్తా పడటంతో పయాణీకులకు గాయాలు

### గాయాలైన వారిని ఆసుపత్రి తరలించి

### మానవత్వం చాటిన

### అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ బోగే వెంకట స్వామి

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాం గ్రామం పెద్ద బావి మూల వద్ద పెద్దంపేట నుంచి అంతర్గాం వస్తున్నటువంటి అంతర్గాంకు చెందిన ఆటో బోల్తా పడి ఆటో డ్రైవర్ తో సహా ముగ్గురు ప్రయాణికులకు తీవ్ర గాయాలు కావడం జరిగింది. సమాచారం అందుకొని సంఘటన స్థలానికి చేరుకున్న అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోగె వెంకటస్వామి అత్యవసర 108 అందుబాటులో లేకపోవడంతో తాను వారి పోలీస్ జీప్‌లో గాయలైన ఆటో డ్రైవర్‌ను,మిగతా వారిని దారివైపుగా వస్తున్నటువంటి ఆటోలలో గాయాలైనటువంటి వారిని ప్రభుత్వ ఆసుప త్రికి తరలించడం జరిగింది. వివరాల్లోకి వెళితే టిటిఎస్ అంతర్గాం గ్రామానికి నేరెళ్ల పద్మ, అమృతమ్మ ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు, అక్బర్ నగర్ కు చెందిన మల్లమ్మ, టి టి ఎస్ అంతర్గాం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఆటోలో పెద్దంపేట పోచమ్మ వద్దకు వెళ్లితిరిగి అంతర్గాం వైపు రాగా ఆటో బోల్తా పడితీవ్ర గాయాల పాలు కావడం జరిగిందని తదుపరి విషయాలు తెలుసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్టు అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భోగె వెంకటస్వా మితెలిపారు.అంతేకాకుండా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దగ్గరుండి తన జీపులో గాయాలపాలైన వారిని ఎక్కించి మానవత్వం చాటడం జరిగింది.





# ఫుట్ పాత్ పై నిద్రిస్తున్న ప్రాణాలకు రక్షణ కవచం

### సైబరాబాద్ పోలీసుల మానవీయ ముందస్తు చర్య

**వాస్తవం : శేరిలింగంపల్లి**



సమాజంలో అత్యంత దయనీయ స్థితిలో ఉన్నవారి ప్రాణాల రక్షణే లక్ష్యంగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్ పోలీసులు మరోసారి బాధ్యతాయుతమైన,మానవీయ పోలీసింగ్‌కు ఉదాహరణగా నిలిచారు.ఇటీవల మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి వేళల్లో హిట్ అండ్ రన్ ఘటనలు నమోదవుతున్న పరిస్థితిని గమనించిన పోలీసులు,ఫుట్‌పాత్‌లపై నిద్రిస్తున్న భిక్షాటనదారుల ప్రాణాలకు తీవ్రమైన ప్రమాదం పొంచి ఉందని ముందే అంచనా వేసి,ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడంకంటే ముందే నివారించాలన్న ఉద్దేశంతో ప్రత్యేకంగా ప్రివెంటివ్ డ్రైవ్ నిర్వహించారు.ఈ డ్రైవ్‌ను మియాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ పర్యవేక్షణలో మియాపూర్ పోలీస్ సిబ్బంది సమన్వయంతో నిర్వహించి,ఉదయం వేళల్లో ఫుట్ పాత్‌లపై నివసిస్తూ నిద్రిస్తున్న భిక్షాటనదారులను గుర్తించి వారి భద్రత, సంక్షేమాన్ని ప్రధానంగా పరిగణనలోకి తీసుకుని అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆలేటి అటమ్ వరల్డ్ ఆశ్రమానికి సురక్షితంగా తరలించారు. మొత్తం 22 మంది భిక్షాటన చేసేవారిని ఆశ్రమానికి చేర్చి, వారికి తాత్కాలిక నివాసం, ఆహారం, సంరక్షణ లభించేలా అవసరమైన ఏర్పాట్లు చేశారు. రాత్రి వేళల్లో వేగంగా ప్రయాణించే వాహనాల కారణంగా ఫుట్ పాత్‌లపై నిద్రిస్తున్న నిరాశ్రయుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయన్న వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకొని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టామని పోలీసులు తెలిపారు.పోలీసులంటే కేవలం శాంతి భద్రతల వరకే పరిమితం కాదంటూ. . ప్రజల ప్రాణాల పట్ల పోలీస్ శాఖకు ఉన్న బాధ్యత, మానవీయ దృక్పథం, ముందస్తు ఆలోచనకు నిదర్శనంగా నిలుస్తోందని, ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్‌తో పాటు పోలీస్ సిబ్బంది చొరవను స్థానికులు ప్రశంసిస్తున్నారు.

## మూడుచింతలపల్లిలో మున్సిపోల్స్ సన్నాహక సమావేశం

**ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి**
**కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**
**ఎన్నికల ప్రచార కమిటీ ఇన్చార్జ్ తోటకూర అజయ్ యాదవ్**

**మేడిపల్లి : వాస్తవం**





మేడ్చల్ నియోజకవర్గం మూడుచింతలపల్లిలో రానున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వార్డుల వారీగా సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్,పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మూడుచింతలపల్లి మున్సిపల్ ఎన్నికల ప్రచార కమిటీ ఇంచార్జ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్  పాల్గొన్నారు.ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ,రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి వార్డులో బలమైన ప్రచార వ్యూహాలు అమలు చేయాలని కార్యకర్తలకు సూచించారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోనా మహేందర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బీ-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తహసిల్దార్‌ను సన్మానించిన సర్పంచ్



**వాస్తవం : దౌల్తాబాద్**

ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో కీలకంగా పనిచేస్తున్న తహసిల్దార్? చంద్రశేఖర్ రావును గోవిందాపూర్ సర్పంచ్ ఉప్పల దాసు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారం,ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి సకాలంలో అందేలా తహసిల్దార్ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు.గ్రామాభివృద్ధికి అధికారులు--ప్రజాప్రతినిధుల సమన్వయం అవసరమని, ఈ సహకారంతోనే గ్రామాల్లో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచ్ తెలిపారు. తహసిల్దార్ స్పందిస్తూ,ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తాననిఅన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యాదవ రెడ్డి,కర్ణాకర్, దినేష్ రెడ్డి,రంజిత్,నితీష్ తదితరులు పాల్గొన్నారు.

## అలిరాజ్ పేట్‌లో పశు వైద్య శిబిరం



**వాస్తవం : జగదేవపూర్**

సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం అలి రాజపేట గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారు సంయుక్తంగా డాక్టర్ శ్వేత  ఆధ్వర్యంలో గ్రామ  సర్పంచ్ రాచమల్ల ఎల్లేష్  ఉచిత పశు వైద్య శిబిరాన్ని  ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు గర్భనిర్ధారణ పరీక్షలు గర్భోత్పత్తి ఇంజక్షన్లు దూడలకు నట్టల నివారణ మందులు అందించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గోపాలమిత్ర సేవలను పాడి రైతులు ఉపయోగించుకోవాలని ప్రభుత్వం నిర్వహించే ఉచిత పశువైద్య శిబిరాలను ఉపయోగించుకొని పాడి సంపదను పెంపొందించుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోవింద్ పాల్,మాజీ సర్పంచ్ లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, గ్రామపంచాయతీ సభ్యులు ఓఎస్ హరి,గోపాలమిత్ర, భాస్కర్ గౌడ్ గోపాలమిత్రలు యాదగిరి,గౌరయ్య, కనక స్వామి,పాడి రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవ్వాలి



### ఎం ఈ ఓ సైదులు

**వాస్తవం : జగదేవపూర్**

పదిలో ఉత్తమ ఫలితాల లక్ష్యంగా పదో తరగతి విద్యార్థులు విద్యను అభ్యసించాలని ఎంఈఓ సైదులు పేర్కొన్నారు.గురువారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల సమయం దగ్గర పడుతున్న క్రమంలో విద్యార్థులు పరీక్షలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి తప్పకుండా ప్రత్యేకతలకు హాజరుకావాలని కోరారు.ఉపాధ్యాయులు ఉత్తమ ఫలితాలు సాధన కోసం విద్యార్థులకు చక్కని విద్య బోధన చేయాలని సూచించారు.ఉదయం సాయంత్రం పూట విద్యార్థులకు స్నాక్స్ అందించడం జరుగుతుందన్నారు. పరీక్షలకు ముందు విద్యార్థులు సోషల్ మీడియా దూరంగా ఉండాలని పుస్తకాలకు దగ్గర అవ్వాలని వివరించారు. భవిష్యత్తుకు పదో తరగతి తొలి మెట్ట అని ఆ దిశగా విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంథనిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

వాస్తవం : మంథని

మంథని మండలం కన్నాల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నాగారం గ్రామంలో ఎంపిపిఎస్,పి.హెచ్.సి సబ్ సెంటర్,గుంజపడుగు గ్రామంలో నిర్మాణంలో ఉన్న పి.హెచ్.సి భవనం, జడ్పీహెచ్ఎస్, మెగా వాట్ సోలార్ ప్లాంట్ నిర్మాణం,మంథని లోని ఆర్డిఓ కార్యాలయ నిర్మాణ పనులు,జడ్పీహెచ్ఎస్ బాలికలు,అక్కెపల్లి లోని ఆర్ అండ్ ఆర్ పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,కన్నాల పాఠశాలలో ప్రహరి గోడ,గేట్ ఏర్పాటు,మైనర్ మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.నాగారం గ్రామం లోని పాఠశాలలో మంజూరు చేసిన పనులు,సబ్ సెంటర్ నిర్మాణ పనులు నెల రోజుల్లో లోగా పూర్తి చేయాలని అన్నారు.గుంజపడుగు జడ్పీహెచ్ఎస్‌లో మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు.గుంజపడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ నిర్మాణ పనులు,అవసరమైన పరికరాల బిగింపు పూర్తి చేసి మార్చి నాటికీ హ్యాండ్ ఓవర్ చేయాలని అన్నారు.గుంజపడుగులో ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసే సోలార్ ప్లాంట్ పనులు పూర్తి చేసి ఫిబ్రవరి చివరి నాటికి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుతో పాటు,సమాంతరంగా విద్యుత్ రవాణా కోసం ట్రాన్స్ మిషన్ లైన్ నిర్మాణ పనులు కూడా రెండు రోజుల్లో మొదలు పెట్టాలని,దీనికి డిస్కం అధికారులు సహకరించాలని పేర్కొన్నారు.రెడ్కో,విద్యుత్ శాఖలను మంచి సమన్వయం చేస్తున్నారని డీసీఓను అభినందించారు.తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా సహకార రంగంలో నిర్మిస్తున్న తొలి ప్రాజెక్టులు పెద్దపల్లి జిల్లాలో చేపట్టడం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నామని,అందుకు సంబంధిత అధికారులు సంకల్ప సిద్ధితో కృషి చేయాలని సూచించారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా గోదాముల ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ సూచించారు.అక్కెపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ లో పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని అన్నారు.ఆర్ అండ్ ఆర్ కాలనీలో అంతర్గత రోడ్లు,స్ట్రీట్ లైట్లు,సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డీసీఓ శ్రీమాల,రెడ్కో జిల్లా మేనేజర్ దురిశెట్టి మనోహర్,కేడీసీసీ బ్యాంకు సీఈఓ సత్యనారాయణ రావు,ఎంపిడిఓ శ్రీజ,తహశీల్దార్ అరీఫోద్దీన్,ఏడీఈ వెంకటనారాయణ,రెడ్కో డిఓ మునీందర్,ఏడిఓ లక్ష్మీకాంత్, గ్రీన్ సెక్యూర్ రమాకాంత్,ఏఈ పి.ఆర్.అనుదీప్,విక్రమ్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





# సమ్మక్క- సారలమ్మ జాతర ప్రాంగణం ప్రారంభోత్సవం

## రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం సమ్మక్క సారలమ్మ జాతర జరుగు ప్రాంగణాన్ని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ప్రారంభించడం జరిగింది. అనంతరం అంతర్గాన్ పెద్దబా విని సందర్శించి, గతం నుండి ప్రజలకు వినియోగంలో లేనటువంటి బావిని నూతనంగా ఎన్నికైనటువంటి టి టి ఎస్ అంతర్గం సర్పంచ్ ఆంగోత్ ఆంగోతు రవి కుమార్ నాయక్ ప్రజలకు నీరు ఉపయోగపడే విధంగా బావిని క్లీన్ చేసిన విధానాన్ని రామగుండం శాసనస భ్యులు అభినందించి. సర్పంచ్ రవి కుమార్ నాయక్ శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ కు బావి చుట్టూ ఫెన్సింగ్ వేయడానికి బావిలో ఏమి పడకుండా జాలి వేయించడా నికి కావలసిన పి న్షన్, పైన జాలి కావాలని కోరగా దానికి శాసనసభ్యులు సానుకూలంగా స్పందించారని దీనికి రామగుండం శాసనసభ్యులు రాజు ఠాగూర్‌కు గ్రామం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్టు సర్పం చంగోత్ రవికుమార్ నాయక్ తెలిపారు. అనంతరం సమ్మక్క- సారలమ్మ జాతర, చేతిపంపు బోరు ప్రారం భించడం జరిగింది. అనంతరం గోదావరి నది ఒడ్డు నున్నటువంటి శివాలయాన్ని శివున్ని, సమ్మక్క- సారల మ్మలను రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో,గోలివాడ స్పెషల్ ఆఫీసర్ అలేఖ్య పటేల్,జాతర కమిటీ చైర్మన్ గీట్ల శంకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చంద్ర రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, జాతర కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## నరేష్ మరిన్ని ఉన్నత పదవులు పొందాలి




వాస్తవం : జగదేవ్ పూర్

ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ గ్రూప్ 3కి ఎంపికైనా నరేష్ మరిన్ని ఉన్నత పదవులు పొందాలనీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నరేష్ ఇటీవల గ్రూప్ త్రీ కి ఎంపికై డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ లో జూనియర్ అసిస్టెంట్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువా రం ఆయనను పీపిటి ఆధ్వర్యంలో సన్మానించారు ఈ సందర్భంగా మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ నరేష్ మ రిన్ని ఉన్నత పదవులు పొందాలని కోరారు ఈ కార్య క్రమంలో ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి శారద,అడిషనల్ జనరల్ సెక్రటరీ దేవ దాస్,కో శాధికారి శౌరి,ప్రభాకర్,శంకరయ్య హైద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ జెండా దిమ్మెను ఏర్పాటు చేయించిన

## కన్నెకల్ సర్పంచ్ సర్నాల నాగరాజు



వాస్తవం : మాడుగులపల్లి

నాగార్జునసాగర్ నియోజకవర్గ మాడుగులపల్లి మండల పరిధిలోని కన్నెకల్ గ్రామపంచాయతీలో ఉన్న పల్లె దవాఖానను ఇటీవల ఆ గ్రామ సర్పంచ్ సర్నాల నాగ రాజు సందర్శించడం జరిగిందని,ఆ సందర్భనలో భా గంగా పల్లె దావఖాన ఆవరణలో జాతీయ జెండా ది మ్మె లేకపోవడం గమనించి జాతీయ గౌరవం తన బా ధ్యతగా భావించి గురువారం తానే దగ్గరుండి దిమ్మెను నిర్మింప చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రజాసంస్థలన్నింటిలో జాతీయ చిహ్నాల గౌరవం తప్పనిసరిగా పాటించాలని తన అబి ప్రాయాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో పగిడి మర్రి హరి,కొండేటి నవీన్,కొండేటి చిన లింగయ్య, కొండేటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నో హెల్మెట్..నో పెట్రోల్

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలో రోడ్డు భద్రత జాతీయ మాసోత్సవాల సందర్భంగా, గౌరవ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ఆదేశాల మేరకు ప్రతి పెట్రోల్ బంక్?లో "నో హెల్మెట్ నో పెట్రోల్" విధానాన్ని సామాజిక బాధ్యతగా అమలు చేయాలని ఎల్లారెడ్డిపేట ఎస్సై కే. రాహుల్ రెడ్డి తెలిపారు.రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా నష్టపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. వాహనదారులు క్రమశిక్షణతో, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలను తగ్గించుకోవచ్చని సూచించారు.పెట్రోల్ బంక్ యజమానులు ఈ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, అలాగే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి తమ ప్రాణాలను రక్షించుకోవాలని ఎస్సై కోరారు. రోడ్డు భద్రత కోసం ప్రతి ప్రయాణికుడు ఈ"నో హెల్మెట్ -- నో పెట్రోల్" నిబంధనను విధిగా పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# నాణ్యతా ప్రమాణాలతో అభివృద్ధి పనులు

**తోకల శ్రీనివాస్ రెడ్డి**

వాస్తవం : రాజేంద్రనగర్

నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని రాజేంద్రనగర్ బిజెపి పార్టీ ఇంచార్జ్, మైలార్దేవ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం డివిజన్ పరిధిలోని మైఫీల్ హోటల్ పరిసర ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులను జలమండలి డీజీఎం ఖదీర్, స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ ప్రారంభించారు. దాదాపు 20 లక్షల రూపాయల విలువగల నూతన భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఈ



పనులతో స్థానికంగా డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులను త్వరతగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ నాయకులు పిల్లి శేఖర్ యాదవ్,యాదయ్య,జగన్ యాదవ్,మల్లికార్జున్,దయానంద్,మధుసూదన్ రెడ్డి,శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు క్రీడా పోటీలు

వాస్తవం : సిరిసిల్ల

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రీడా పోటీలను జిల్లా బార్ అసోసియేషన్ సంస్థతిక కార్యదర్శి నర్మేట రమేష్, జిల్లా జడ్జి నీరజ గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ జడ్జి వి పుష్పలత పాల్గొని క్రీడా పోటీలకు విశేష ప్రోత్సాహం అందించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా జడ్జి క్యారమ్, చెస్ వంటి ఇండోర్ గేమ్స్‌తో పాటు రింగు వేసి క్రీడా పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ..న్యాయవృత్తి సహజంగానే అధిక ఒత్తిడితో కూడుకున్నదని,అలాంటి పరిస్థితుల్లో శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసం అత్యంత అవసరమని పేర్కొన్నారు. క్రీడలు వృత్తిపరమైన సమతుల్యతను పెంపొందించడమే కాకుండా న్యాయవాదుల మధ్య పరస్పర సౌహార్దం,ఐక్యత,క్రమశిక్షణ పెంచడంలో



కీలక పాత్ర పోషిస్తాయని వారు అభిప్రాయపడ్డారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీలు ఐదు రోజుల పాటు కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా రిప్రెజెటివ్ పుష్పలత గౌడ్,బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్ న్యాయవాదులు వసంతం,రవీందర్ రావు, గోవింద్ భాస్కర్,సుజీవన్,వెంకటయ్య,మహిళ న్యాయవాదులు కల్యాణి, జ్యోతి,అనూష,యువ న్యాయవాదులు కడగండ్ల తిరుపతి,రాజు,బాలయ్య, భారత్,పాల్గొన్నారు.

# సింగరేణిలో బంగారు పతకాల పంట

మందమర్రి : వాస్తవం

మంచిర్యాల జిల్లా మందమర్రి సింగరేణి ఏరియాలో బొగ్గు గనిలో నిత్యం చెమటను చిందిస్తు ...సింగరేణిలో సిరుల పంటలు పండిస్తున్న సింగరేణి కార్మికులు ,కేవలం కార్మికులుగానే కాకుండా ..కళాకారులుగా తమ నైపుణ్యాన్ని చాటారు. మహారాష్ట్రలోని నాగపూర్ పట్టణంలో డబ్ల్యూసీఎల్ ఆధ్వర్యంలో.. 17.01.2026 న నిర్వహించిన కోలిండియా సాంస్కృతిక పోటీల్లో సింగరేణి కళాకారులు పలు విభాగాల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. సాంస్కృ తిక పోటీల్లో 10 జట్లు పాల్గొనగా.. సింగరేణి తరపున మందమర్రి ఏరియా నీలాల శ్రీనివాస్ సాంస్కృతిక విభాగం సభ్యులు జానపద నృత్యంలో సత్తా చాటి గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా.. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ టీం మేనేజర్ ను కళాకారులను అభినందించి, సన్మానం చేశారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో నిర్వహించే కార్యక్రమాలలో కూడా సింగరేణి సత్తా చాటాలని, మరెన్నో పతకాలు సాధించి సింగరేణి కి కోల్ ఇండియా లెవెల్ లో మంచి పేరు తేవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో.. ఎస్.ఓ.టు జి.ఎం జి.ఎల్ ప్రసాద్, ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రెటరీ అక్బర్ అలీ, డిజిఎం పర్సనల్ మందమర్రి అశోక్, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, టీం మేనేజర్ కార్తిక్, (డబ్ల్యూపిఎస్ఏ జి ఏ ) గౌరవ కార్య దర్శి), శాంతిఖని గని మేనేజర్ సంజయ్



కుమార్ సిన్హ, ఏఐటీయూసీ జి.ఎం స్థాయి స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ. ఈ విజయంలో భాగస్వాములైన బృంద సభ్యులు:నీలాల శ్రీనివాస్,కె.ఆర్. సంపత్, యు.సాగర్,ఎం.విజయ్,ఎల్. వినయ్,ఏలూరు శ్రీనివాస్,కె.వెంకటస్వామి,పి.స్వామి,ఎస్.అనిల్ కుమార్ పాల్గొన్నారు.

**నేడే చందుర్తి ప్రభుత్వ కళాశాలలో**

# మెగా పేరెంట్స్ వేడుకలు



వాస్తవం : చందురి

చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్‌లతో వేడుకలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం విజయ లక్ష్మి తెలిపారు. ఈ ప్రభుత్వ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు,ప్రస్తుత విద్యార్థులు,ఉన్నత స్థాయికి చేరిన విద్యార్థులు, స్థిరపడ్డ పూర్వ విద్యార్థులతో ఆత్మీయ కలయిక జరగడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఆహ్వానించారు. ప్రభుత్వ కళాశాలలో చదువుతోపాటు క్రీడలు అందుబాటులో ఉంటున్నాయని, ప్రతిభ ఫలితాలకు అధ్యాపకులు కృషి చేయాలని కోరారు.

# రోడ్డు భద్రతపై అవగాహన



వాస్తవం : చందుర్తి

చందుర్తిలోని మర్రిగడ్డ గ్రామంలో ఎస్ ఐ జిల్లెల్ల రమేష్ ఆధ్వర్యంలో గురువారం రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత పై అరైవ్ అండ్ అలైవ్ థీమ్ సూచనలతో గ్రామస్తులకు రోడ్డు భద్రతా సూచనలు చేశారు. కార్యక్రమంలో చందుర్తి,కిస్టంపేట, మర్రిగడ్డ,సనుగుల,తదితర గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు. ల

## అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు

**మాజీ కౌన్సిలర్ రేఖ ప్రవీణ్**



వాస్తవం : అందోల్

అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇస్తామని అందోల్ జోగిపేట మున్సిపల్ 10వ వార్డు మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల రేఖ ప్రవీణ్ అన్నారు. అవార్డులో మంజూరైన 12 ఇళ్లకు ఆయన భూమి పూజ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలోని ఇందిరమ ఇండ్లు మంజూరి అవుతున్నాయని తెలిపారు. ఇప్పటికే అందోల్ మండలంలో వేలాది ఇండ్లు మంజూరు చేసామని తెలిపారు. ఇంకా పట్టణంలో అర్హులైన వారందరికీ మంజూరు చేస్తామని ఆయన తెలియపరిచారు. ప్రస్తుతం 12 ఇండ్లకు ముగ్గులు పోసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు గుర్రం కృష్ణ రాజు వార్డు నాయకులు ప్రజలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక దృఢత్వం, మానసికోల్లాసం

**మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు**

**రామగిరి నంబమ్మ, కన్నం బొందయ్య**

**స్మారక క్రికెట్ టోర్నమెంట్**

**వాస్తవం : గోదావరిఖని ఆర్సీ**





గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు రామగిరి లావణ్య నాగరాజు పేర్కొన్నారు. సుందిల్ల,ముస్త్యాల యువత కోసం స్వర్గీయ రామగిరి నంబమ్మ మరియు కన్నం బొందయ్య స్మారకార్థం ఏర్పాటు చేసిన భారీ క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా ప్రారంభమైంది. లావణ్య, నాగరాజు ఆధ్వర్యంలో టీ-షర్టుల పంపిణీ. ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రామగిరి లావణ్య నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. టోర్నీలో పాల్గొనే ప్రతి టీమ్ సభ్యులకు వారు సొంత ఖర్చులతో టీ-షర్టులను పంపిణీ చేశారు. క్రీడాకారులు క్రమశిక్షణతో ఆడి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. నగదు బహుమతుల వివరాలు యువతను ప్రోత్సహించేందుకు ఈ టోర్నమెంట్‌లో ఆకర్షణీయమైన నగదు బహుమతులను ప్రకటించారు: ప్రథమ బహుమతి: రూ. 10,000/- మరియు విజేత ట్రోఫీ. ద్వితీయ బహుమతి: రూ. 5,000/- మరియు రన్నరప్ ట్రోఫీ. ముస్త్యాల యువత కృషితో సుందిల్ల ,ముస్త్యాల యువత సభ్యులు ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. గ్రామంలో పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి క్రీడాభిమానులు భారీగా తరలివస్తున్నారు. క్రీడలు కేవలం వినోదం కోసమే కాకుండా, శారీరక దృఢత్వానికి మరియు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని లావణ్య నాగరాజుకొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువజన సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

**త్వరలోనే ఎల్లంపల్లి నీటి విడుదల**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ**

**వాస్తవం : చందుర్తి**





ప్రజా ఆరోగ్యనికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలోని రైతు వేదికలో అర్హులైన 60 మంది లబ్ధిదారులకు 18 లక్షల 71 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం లబ్ధిదారులకు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ....రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అందులో భాగంగా మహిళ ప్రజలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,500 సిలిండర్,రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల?సి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు..గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రెండు రోజుల్లో మోటార్లు ప్రారంభం కానున్నాయని త్వరలోనే రైతులకు ఎల్లంపల్లి నీటిని విడుదల చేస్తామని ఆది శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని సనుగుల పరిధిలో కాల్వలకు రీడిజైన్ చేస్తానని ఎర్ర చెరవు పటేల్ చెరువుకు అనుసంధానం చేస్తామని తెలిపారు. మన ప్రాంతంలోని గొలుసు కట్టు చెరువులను లింక్ చేయడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి పంటలు సాగు చేసేందుకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ**





**వాస్తవం : కోనరావుపేట**

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని న్యాయవాది ప్రసాద్ గౌడ్ అన్నారు. కోనరావుపేట మండలం ధర్మారం ప్రభుత్వ పాఠశాల 47 మంది విద్యార్థులకు ఓ దినపత్రిక ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను గురువారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ...స్టడీ మెటీరియల్ పదో తరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. దాన్ని సద్వినియోగం చేసుకొని వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మురళి నాయక్,ప్యాక్స్ మాజీ డైరెక్టర్ జవ్వాజి దేవయ్య గౌడ్,ఉపాధ్యాయులవిద్యార్థులు పాల్గొన్నారు.

**లబ్ధిదారులకు**


# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ అందజేత



**వాస్తవం : మంథని**

ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన కాకర్లపల్లి గ్రామ కాంగ్రెస్ శాఖ. మంత్రి శ్రీధర్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు. గురువారం మంథని మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ముగ్గురికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసింది. మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను లబ్ధిదారులకు కాకర్లపల్లి గ్రామ కాంగ్రెస్ శాఖ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రలను అందజేయడం జరిగింది. నిరు పేద కుటుంబలైన స్వంత ఇళ్ళు లేని తమను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వానికి,మంత్రి శ్రీధర్ బాబుకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. దీంతో స్వంత ఇంటి కళ నేరవేరుతున్నందుకు లబ్ధిదారులు శారద, సరిత,శిరీష,తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోకన్నవేన ఓదేలు,కన్నవేన కుమారస్వామి,ఉప సర్పంచ్ ఆకుల ప్రత్యూష సాయికుమార్,తన్నీర లక్ష్మణ్,మెండే రాజయ్య,ఆకుల మధుకర్, ఆకుల శ్రీనివాస్,ఎనగందుల వెంకటేష్,ఎలకుర్తి మహేష్, గుంటుకు గణేష్,మాదరవేన కిషన్,సెనం సంతోష్,కస్ప సతీష్, ఎలకుర్తి కతరశాల, మదరవేన రవి,తన్నీరు సది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం



# కలెక్టర్ ఆదేశాలు.. విద్యుత్ అధికారుల పర్యటన

**లద్నాపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో విద్యుత్ సమస్యలు తీర్చడానికి**

**రెండు రోజుల్లో ఎస్టిమేట్ సిద్ధం చేయాలని ఆదేశాలు**

**వాస్తవం : రామగిరి**

రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల లద్నాపూర్ ఆర్అండ్ఆర్ కాలనీ (లక్ష్మీ నగర్) ప్లాట్లలో గురువారం ఎన్పిడిసిఎల్ విద్యుత్ అధికారులు పర్యటించారు. ఇటీవల జరిగిన సింగరేణి ప్రజాభిప్రాయ సేకరణలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావులు కలిసి ఈ ప్లాట్ల అభివృద్ధి పై కలెక్టర్ కోయ శ్రీహర్షకు విన్నవించారు.దీంతో ఇటీవల జిల్లా కలెక్టర్ కాలనీలో పర్యటించి,ఈ నెల 21న బుధవారం జిల్లా కలెక్టర్,స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు,లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావులతో కలిసి లక్ష్మీ నగర్ అభివృద్ధిపై కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో విద్యుదీకరణ,డ్రైనేజీ,సిసి రోడ్ల, తాగునీటి సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా లక్ష్మీనగర్లో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని విన్నవించగా మంథని డివిజన్ డీఈ వేగ్గలం



ప్రభాకర్,ఏడీఈ వంగల వెంకటనారాయణ,ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డి లు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించారు.సింగరేణి ఇచ్చిన 650 ఇంటి స్థలాల్లో విద్యుత్ లేదని నిర్ణయించారు.విద్యుత్ స్తంభాలు వేయాలని,ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడానికి ఎస్టిమేషన్లు చేయాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్,లైన్?మెన్ బంగారు శివకుమార్ వార్డు సభ్యుడు పుణ్ణం మణితేజ,ఏకు రవీంద్ర, సూత్రం శ్రీధర్,తాటికొండ మొగిలి,లక్ష్మారెడ్డి, బైరంగుల యాదగిరి,బొగే సతీష్,తన్నీరు ప్రదీప్,రామిళ్ళ కుమార్, నామిని మల్లయ్య,బండారి లక్ష్మి, బండారి రామక్క,బొజ్జపల్లి శ్రీసాయి తో పాటు కాలనీకి చెందిన పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వ పరిష్కరించాలి

**పాఠశాలల్లో సదుపాయాలు కల్పించాలి**

**రుద్రంగి లో టి ఆర్ టి ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ**

**బి టి ఆర్ టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు**

**బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్**

**వాస్తవం : వేములవాడ**

ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వ పరిష్కరించాలని పి ఆర్ టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు.రుద్రంగి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం క్యాలెండర్, డైరీ లను ఆవిష్కరించారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం అత్యవసరంగా వ్యవస్థాపక, విద్యా పరమైన సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈసందర్భంగా టి ఆర్ టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ..ముఖ్యంగా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత,మౌలిక వసతులు లేమి కారణంగా విద్యార్థుల సంఖ్య తగ్గుదలతో పాటు,ప్రాథమిక స్థాయిలో విద్య నాణ్యతను ప్రభావితం చేస్తున్నాయని టి ఆర్ టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ భావిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యలను అధిగమించడానికి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కోతరగతికి



ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని, తరగతి గదులు,తాగునీరు,శౌచాలయాలు,డిజిటల్ మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడు పోస్ట్ మంజూరుకు ప్రభుత్వ హామీని నెరవేర్చాలని, పదోన్నతుల క్యాలెండర్ ప్రకటించాలని,317 ఉత్తర్వులు మేరకు నష్టపోయిన ఉపాధ్యాయులకు తాత్కాలిక డిప్యూటేషన్ అందించడానికి ఇచ్చిన 190 ఉత్తర్వుల మేరకు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.ఈ మాసాంతంకల్లా రాష్ట్ర ప్రభుత్వం కరువు భత్యం ప్రకటించి, కొత్త పిఆర్ సి అమలుకు చర్యలు చేపడుతుందని నమ్మకముందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో టిఆర్ టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతుగంటి రమేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, టిఆర్ టి ఎఫ్ నాయకులు గాజెంగి విష్ణు, వరకళ,సరిత,సుమతి,అంజలి,వసంత,బాలరాజు,గోపి, రమణారెడ్డి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# భూమి పూజలో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

**వాస్తవం : జూబ్లీహిల్స్**

రహమాత్ నగర్( జూబ్లీహిల్స్ నియోజకవర్గం) డివిజన్ పరిధిలోని ఓం నగర్ ప్రాంతంలో రూ.33 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీ.సీ రోడ్ పనులను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వి.నవీన్ యాదవ్ కు శాలువాతో ఘనంగా సన్మానించారు కాలనీవాసులు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వి నవీన్ యాదవ్ మాట్లాడుతూ ఓం నగర్ ప్రజలు చాలాకాలంగా ఎదుర్కొంటున్న రోడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రహమాత్ నగర్ కార్పొరేటర్



సి ఎన్ రెడ్డి, తో పాటు కంటెస్టెంట్ కార్పొరేటర్ అభ్యర్థి బి.భవాని శంకర్ పాల్గొన్నారు.ఎ.ఈ.ముజమిల్, రాంబాబు,గౌరీ శంకర్,సుందర్,కృష్ణ,తిన్నారీ మహేష్ స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కాలనీవాసులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రహమత్నగర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మ పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వరాలయం హుండీ లెక్కింపు



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం శ్రీ భీమేశ్వరాలయం హుండీ లెక్కింపు రూ.1 కోటి 92 లక్షల 95 వేల 709 బంగారం,వెండి మిశ్రమ బంగారం:69 గ్రాములు మిశ్రమ వెండి : 05 కిలోల 500 గ్రాములు హుండీ లెక్కింపులో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎల్. రమాదేవి ఏసీ కార్యాలయ పరిశీలకులు రాజమౌళి,ఏఈఓలు, పర్యవేక్షకులు,ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.ఎస్పీఎఫ్ హోమ్ గార్డ్ సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూశారు. ఆలయ సిబ్బందితో పాటు శివరామకృష్ణ భజన మండలి వారు హుండీ వెంపకములో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే

# : మా పోరాటం

**సీతారాం ధూళిపాళ**



**వాస్తవం : రాజేంద్రనగర్**

స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మా పోరాటం కొనసాగుతుందని మణికొండ బిఆర్?స్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. గురువారం స్థానిక బిఆర్?స్ పార్టీ నాయకులు నార్సింగ్ రోడ్డు వినాయక్ నగర్,కులీకుతుబ్షా కాలనీ ప్రాంతాలలో పర్యటించారు. మీ సమస్య– మా బాధ్యత,ప్రజలతో ప్రజల కోసం కార్యక్రమంలో భాగంగా స్థానిక సమస్యలపై ప్రజలతో మాట్లాడారు.ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ... స్థానికంగా ప్రజలు సరైన వైద్య సదుపాయాలు లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజా పాలనా అని కాంగ్రెస్, వికసిద్భారత్ అని కేంద్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందన్నారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచినప్పటికీ సామాన్యులకు సరైన వైద్య సదుపాయాలు అందడం లేదని తెలిపారు. స్థానికంగా కిరాణా షాప్ లో పనిచేస్తున్న 70 ఏళ్ల వృద్ధురాలు తమ గోడు వెల్లబోసుకుందని చెప్పారు. ఆమె కుటుంబ సభ్యుడు ఆసుపత్రి పాలైతే ఆరోగ్యశ్రీ లేదా ఆయుష్మాన్ భారత్ లాంటి పథకాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గత్యంతరం లేక చేసిన అప్పు తీర్చడానికి 70 ఏళ్ల వయసులో పనిచేసుకుంటున్న వృద్ధురాలు.నార్సింగ్ రోడ్డు ఇరుకుగా ఉండి వాహనాల రాకపోకలతో దుమ్ము ధూళి తో ప్రజలు సతమతమవుతున్నారని సూచించారు.దీనికి తోడు వెలగని వీధి దీపాలతో ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతం అని వాపోయారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుంభగళ్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,అందే లక్ష్మణ రావు,శ్రీకాంత్, కిరణ్ జయరాం,సుమనలిని తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి పైప్ లైన్ కొరకు భూమి పూజ

## సర్పంచ్ నవ్య నాగరాజ్ గౌడ్..

**వాస్తవం : మనోహరాబాద్:**



మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామ పరిధిలోని 13వ వార్డు వివేకానంద పాఠశాల వీధిలో గ్రామపంచాయతీ నిధులు సుమారు 3 లక్షల రూపాయలతో తాగునీటి పైప్ లైన్ నిర్మాణం కోసం గురువారం సర్పంచ్ నవ్య నాగరాజ్ గౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్‌లు పాలకవర్గ సభ్యులతో కలిసి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులకు తాగునీటి ఇబ్బందులు తీర్చేందుకు పైప్ లైన్ నిర్మాణం చేపడుతున్నట్లు వారు తెలిపారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ నవ్య నాగరాజుగౌడ్ పేర్కొన్నారు.వీలైనంత త్వరగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల కవర్గ సభ్యులు శ్రీని వాస్ గౌడ్,కనిగిరి అనసూయ, అరిఫ్ ఖాన్, ఇర్ఫాన్, స్వామి,రాజశేఖర్ రెడ్డి, బాబు,సురేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జోన్నోజీ రంగా చారి, మాజీ ఉపసర్పంచ్ కాళి దాస్, నాయకులు మల్లేష్ యాదవ్, కని గిరి కృష్ణ, శ్రీశైలం,వీరబోయిన శివకృష్ణ ముదిరాజ్,దండు సత్యనారాయణ,పసుల రమేష్,చంద్రయ్య,మిషన్ భగీరథ అధికారి దివ్య,పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, గ్రామపంచాయతీ సిబ్బందిపాల్గొన్నారు.

# ఎంజేపీ గురుకుల విద్యార్థి ప్రతిభ

## ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలో పతకం



**దుబ్బాక: వాస్తవం:**

దుబ్బాక మండలం హబ్సిపూర్ ఎంజెపి గురుకుల విద్యార్థి 9వ తరగతి విద్యార్థి రంగా, గత సంవత్సరం నవంబర్ నెలలో 8 నుంచి 10 వరకు అండర్ 17 ఎస్‌జీఎఫ్ కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా తరపున పాల్గొని అత్యున్నత ప్రదర్శన చూపించి అండర్-17ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికై జట్టులో కీలక పాత్ర పోషించి తెలంగాణ జట్టు తృతీయ స్థానం సాధించడం జరిగింది. ఈ జాతీయస్థాయి పోటీలు భద్రాది కొత్తగూడెం జిల్లా ఎడూల బయ్యారం గ్రామంలో ఈ నెల 7నుంచి 11 వరకు నిర్వహించారు.ఈ 69వ ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి టోర్నీలో సుమారుగా 30 రాష్ట్రాలు పాల్గొనగా తెలంగాణ రాష్ట్ర తరపున ఆడి కాంస్య పతకం సాధించడం గర్వకారణమని విద్యార్థి రంగాని పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. నిరంతర సాధనతో విద్యార్థి జాతీయస్థాయి పోటీలో పతకం సాధించడం సాధించడమైనదని పీఈటీ తరుణ్ రాజ్ తెలిపారు.






# చెట్టు తొర్రలో దర్శనమిస్తున్న తోగు వెంకటేశ్వర్లు స్వామి

**వాస్తవం : చెన్నూర్ ఆర్సి**

తోగు వెంకటాపూర్ ఐరి మండలం గచురెల్లి జిల్లాలో స్వయంగా వెలసిన దేవాలయంలో భక్తుల కోరికలు తీరుస్తున్న తొగుల వెంకటేశ్వర స్వామి. అప్పుడప్పుడు నాగేంద్రుడు కూడా దర్శనమిస్తాడు. రాజుల కాలమున నుండి ఆ గుట్టల ప్రాంతంలో నీళ్లు లేని ప్రాంతంలో ఏడు సేలమలు పుట్టించి వాటిలో ఒకటి సెలినమా చప్పట్లు కొడితే నీళ్లు ఒప్పంగి వస్తాయి ఆ ఏడు సెలమల నీటితో స్నానం చేసి ఆ కరుణామయుడ్ని దర్శించుకుంటారు. వెంకటేశ్వర దయ చూడటానికి వందలాది జనాలు అన్ని వారాలకు పూజలు అందుకుంటున్న తొగుల వెంకటేశ్వర్ స్వామి ప్రణీత నది ఒడ్డునే ఉండటంవల్ల తెలంగాణ మహారాష్ట్ర తేడా లేకుండా భారీ ఎత్తున జాతర శివరాత్రికి ప్రతి ఏడాది జరగబోతుంది. కాగజ్నగర్, బెల్లంపల్లి, మంచిర్యాల్ ,గోదావరిఖని, హైదరాబాద్ ,చెన్నూర్, సిరువంచనుంచి భక్తులు దేవున్ని దర్శించుకుంటారు. తొగు వెంకటేశ్వర స్వామి ఆ ఆలయంలో అర్చకుడు తిరుణహరి వెంకట స్వామి, పరికి జగ్గయ్య ఉపాధ్యక్షుడు మామిడాల మారుతి ఆలయ కమిటీ చైర్మన్ కామెడీ శంకర్ మాట్లాడుతూ



ఆలయ నిర్మాణంకై తగిన సహాయం చేయాలని భక్తులను వేడుకుంటున్నారు.

# నేటినుంచి చిత్తారమ్మ దేవి బ్రహ్మోత్సవాలు

**- నేటి నుంచి 30వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు**

**- జనవరి 25న జాతర**

**- సుందరంగా అలంకరించిన అమ్మవారి ఆలయం**

**- భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ**

**వాస్తవం : కుత్బుల్లాపూర్ టౌన్**

కొలిచిన భక్తుల కొంగుబంగారంగా విరాజులుతున్న గాజులరామారం చిత్తారమ్మ దేవి బ్రహ్మోత్సవాలు నేట (శుక్రవారం) నుంచి జరగనున్నాయి.ప్రతి సంవత్సరం సంక్రాంతి తర్వాత అమ్మవారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ సంవత్సరం జనవరి 23 నుంచి 30వ తేదీ వరకు అమ్మవారి బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా సాగనున్నాయి.నగరంలోని ఇతర జాతర ఉత్సవాలకు ఏమాత్రం తీసుకోకుండా ఈ జాతర సంబరాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఒకప్పుడు చిన్న పల్లెటూరుగా గ్రామ దేవతగా వెలిసిన అమ్మవారు నేడు లక్షలాది మంది భక్తుల కోరికలను తీర్చుతూ తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అమ్మవారి జాతరకు వచ్చి ముక్కులు చెల్లించుకుంటారు.అమ్మవారికి పూజలు ఉత్సవాలను తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల ప్రకారం జరుపుతారు. అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించడం, బోనాలు, పోతురాజుల నృత్యాలు, శివసత్తులు, డబ్బు దరువులతో కోలాహలంగా సాగనుంది.బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు గణపతి పూజ, పుణ్యా: వచనము, పంచాంగ గవ్య ప్రశన, దీక్షధారణ మంటపారాధన, అగ్ని ప్రతిష్టాపన, రెండవ రోజు గవ్యాంత పూజలు, మూల మంత్ర జపము, వాక్య



ఆవాహియా దేవత హోమాలు, చండీ హోమము, పూర్ణాహుతి , బలి ప్రధానం, రితిక్ సన్మానం, పూల ఘట్టం ఊరేగింపు సాయంత్రం ఐదు గంటలకు రామవరం నుండి చిత్రమ్మ దేవి ఆలయం ఆలయం వరకు, మూడవ రోజు ఆదివారం ఉదయం 3 గంటల నుంచి మూడు



గంటలకు అభిషేకం, నాలుగు గంటలకు విజయ దర్శనం, ఒడిబియ్యం, అమ్మవారికి ప్రత్యేక పూజలు, గాజులరామారం నుండి చిత్తరమ్మ దేవి ఆలయం వరకు ఊరేగింపుగా పోతరాజు నృత్యాలు, వినోద కార్యక్రమాలు నిర్వహిస్తారు. 27,28, 29 తేదీలలో కుంకుమార్చనలు, 30వ తేదీ అన్న ప్రసాద కార్యక్రమం జరుగును.ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేస్తారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు ఆలయ కమిటీ ,పోలీస్ సిబ్బంది తెలిపారు.

## నూతన సీఐగా బన్సిలాల్ బాధ్యతల స్వీకరణ



**వాస్తవం : చెన్నూర్ అర్బన్**

చెన్నూరు పట్టణ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ హెచ్ వో గా సీఐ బన్సిలాల్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది పూర్తి సహకారం అందించాలన్నారు సీఐ బన్సిలాల్.

## హత్య కేసులో నిందితుల అరెస్ట్



**వాస్తవం: వేములవాడ**

వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేశారు. ఈ నెల 13న కోలకాని సతీష్ అనే వ్యక్తి తీవ్రగాయాలతో వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, అక్రమ సంబంధ అనుమానాల నేపథ్యంలో పూర్వ ప్రణాళికతో నిందితులు కలిసి సతీష్పై దాడి చేసి హత్య చేసినట్లు విచారణలో తేలింది. ఈ కేసులో నిందితులు: ఉమ్మరెడ్డి (41),ఉమ్మరెడ్డి కృష్ణ అలియాస్ రాజు,పెంట సుదర్శన్ అలియాస్ సురేష్,మ్యాకల వేణు లు కలిసి మద్యం సేవించి, సతీష్ను కర్రలు, ప్లాస్టిక్ పైపు తో తీవ్రంగా కొట్టి గాయపరచగా, అనంతరం ప్రమాదం జరిగినట్టు నటిస్తూ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సతీష్ మృతి చెందాడు. నిందితులు ఘటన అనంతరం పరారయ్యారు. సాంకేతిక ఆధారాలు, కాల్ డేటా మరియు విశేష దర్యాప్తు ద్వారా వీరి కదలికలను గుర్తించి, గురువారం వేములవాడలో సాయి రక్షా దాబా సమీపంలో పోలీసు సిబ్బంది వీరిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరు పరచి రిమాండ్కు తరలించినట్లు వేములవాడ ఎఎస్పీ రుత్విక్ సాయి తెలిపారు.






### భార్య కాపురానికి రావడం లేదని

# యువకుడు ఆత్మహత్య

**వాస్తవం :మందమర్రి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో భార్య కాపురానికి రావట్లేదని భర్త బలమరణానికి గురయ్యాడు. వివరాల్లోకి వెళితే గురువారం మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్లో విషాదం చోటుచేసుకుంది. గత కొంతకాలంగా భార్యతో ఏర్పడిన విభేదాల కారణంగా మనస్తాపం చెందిన ఇటికాల శ్రావణ్ (34) అనే యువకుడు తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులకు అందిన ఫిర్యాదు ప్రకారం, బెల్లంపల్లి మండలం పాత బెల్లంపల్లికి చెందిన తాళ్లపల్లి కొమరయ్య బావమరిది అయిన ఇటికాల శ్రావణ్, తొమ్మిది సంవత్సరాల క్రితం సుమన్య అనే యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఏడేళ్ల కుమార్తె ఉంది. అయితే గత నాలుగేళ్లుగా దంపతుల మధ్య గొడవలు సంభవించడంతో, గత రెండేళ్లుగా సుమన్య తన తల్లిగారి ఇంట్లోనే ఉంటుంది. గురువారం (జనవరి 22) మధ్యాహ్నం సుమారు 01:30 గంటల సమయంలో శ్రావణ్ తన భార్యకు ఫోన్ చేసి కాపురానికి రావాలని కోరాడు. ఈ క్రమంలో ..ఇద్దరి మధ్య ఫోన్లో తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. ఆగ్రహానికి గురైన శ్రావణ్ తన సెల్ఫోన్ను నేలకేసి కొట్టి, ఆవేశంగా గదిలోకి వెళ్లి తలుపులు వేసుకున్నాడు. ఎంత పిలిచినా.. తలుపు తీయకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు, పొరుగువారి సహాయంతో తలుపులు పగులగొట్టి చూడగా.. శ్రావణ్ చీరతో ఉరివేసుకుని కనిపించాడు. వెంటనే ఉరి నుంచి కిందకు దించి 108 అంబులెన్స్కు సమాచారం అందించారు. అయితే అంబులెన్స్ సిబ్బంది శ్రావణ్ను పరీక్షించి,



అతను అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతుని బావ కొమరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మందమర్రి ఎస్సై నరేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### స్వార్థం కోసం పార్టీలు మారిన వారితో

# కాంగ్రెస్ పార్టీకి నష్టం లేదు




## డీసీసీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి

**వాస్తవం : రామకృష్ణాపూర్ టౌన్**

గురువారం క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీస్లో నిర్వహించిన పత్రిక సమావేశంలో డీసీసీ అధ్యక్షులు పిన్నింటీ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక, ప్రజల సమస్యలు పరిష్కరించే కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ కాపాడుకుంటుందని తెలియజేశారు. నిన్న ప్రతి ఎలక్షన్స్ ముందులాగే ఈ ఎలక్షన్స్ లో కూడా కాంగ్రెస్ పార్టీలోకి తమ వ్యక్తిగత అవసరాలకోసం వచ్చిన కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీనీ విడిన తరుణంలో వారితో పార్టీకి ఉపయోగం లేదని అందరికి తెలుసనీ, అయితే ప్రతిపక్ష బీఆరఎస్ పార్టీలో చేరినంత మాత్రన మహా అద్భుతమైన ఏమి జరగదు, మొన్న రాజా రమేష్కు, ఈరోజు తనకు ప్రతిపక్ష బీఆర్ఎస్ లో కూర్చొని చెన్నూరు అభివృద్ధిని కళ్ళారా చూస్తూ ఉండటమే గత్యంతరం అని తెలిపారు. గతంలో మూడు దశాబ్దాలుగా పెద్దపల్లి ఎంపీగా ఉన్న కాకా వెంకటస్వామి చెన్నూర్ నియోజకవర్గంలో గోదావరి తాగునీరు సరఫరా చేయించారు, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని ఏర్పాటు చేశారు, సింగరేణి కార్మికులకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయించారు, వారి తనయుడు వివేక్ వెంకటస్వామి సింగరేణి జైపూర్ పవర్ ప్లాంట్,క్యాతనపల్లి బ్రిడ్జ్ ఏర్పాటు చేయించారు. మరి పది సంవత్సరాలు ఎంపీ ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ శాసన సభ్యులు బల్క సుమన్ ఏం చేశారో ప్రజలందరికీ తెలుసనీ విమర్శించారు. బల్క సుమన్ ఏమీ చేయలేదని చెప్పి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన కార్యకర్త ఈరోజు తన స్వార్థం కోసం, తన పనులు చేయించుకోవడం కోసం వివేక్ వెంకటస్వామి పై తిరగబడడం జరిగింది. ప్రజల కోసం కష్టపడే చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధికి పాటు పడే ఎమ్మెల్యే కు అలాంటి కార్యకర్త పార్టీని వీడటం వల్ల చెన్నూర్కు పట్టిన దరిద్రం పోయిందని తెలిపారు. గడిచిన రెండు సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీకి సంబంధించి ఏ యువత పైన కూడా కేసులు నమోదు చేయలేదు. అభివృద్ధి కోసం పాటుపడే నాయకుడిగాక వివేక్ వెంకటస్వామి గత వారంలో తెలంగాణ అర్బన్ డెవలప్మెంట్ ఫండ్ నుంచి చెన్నూరుకు పద్దెనిమిది కోట్లు, క్యాతనపల్లికి 11 కోట్లు, మందమర్రి కి 12 కోట్లు, మరి అలాగే నగరాభివృద్ధి నిధులనుంచి చెన్నూరుకు 14 కోట్లు, క్యాతనపెల్లికి 10 కోట్లు, మందమర్రి 10 కోట్లు సాంక్షన్ చేశారు, భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగింది. పదవుల కోసం పాకులాడే కుటుంబం కాదు, అవినీతికి ఎక్కడ తావు లేకుండా అభివృద్ధి చేసే ఎమ్మెల్యే మా వివేక్ వెంకటస్వామి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, జిల్లా అధికార ప్రతినిధి వడ్నాల శ్రీనివాస్ ,మాజీ చైర్ పర్సన్ జంగం కళ , నాయకులు మహంకాళి శ్రీనివాస్, గండ్లా సమ్మయ్య , యాకూబ్ ఆలీ ,మెట్ట సుధాకర్, పనస రాజు, గోపతి బానేష్,ఉప్పులపు సురేష్, గోపు రాజాం,బొద్దుల ప్రేమ్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు సిట్ నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

నోటీసులు ఇచ్చారు. ఈ కేసుకు సంబంధించిన వాస్తవాలు, పరిస్థితులు మీకు తెలుసునని అందుకే మిమ్మల్ని వ్యక్తిగతంగా విచారించడం అవసరమని విచారణాధికారి భావిస్తున్నట్టు నోటీసుల్లో పేర్కొన్నారు.క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్‌పీసీ) సెక్షన్ 160 ప్రకారం ఈ నోటీసులు ఇచ్చామని, చట్టబద్ధమైన కారణం లేకుండా ఈ నోటీసును పాటించడంలో విఫలమైతే (విచారణకు హాజరుకాకపోతే) చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని గమనించాలని పేర్కొన్నారు.

**నేడు సిట్ విచారణకు కేటీఆర్**

కేటీఆర్ శుక్రవారం సిట్ విచారణకు హాజరుకానున్నారు. ఆయన మాజీ మంత్రి హరీశ్‌రావుతో కలిసి నార్సింగిలోని తన నివాసం నుంచి ఉదయం 9 గంటలకు బయలుదేరి, 9:30 గంటలలోపు తెలంగాణ భవన్‌కు చేరుకుంటారు. అనంతరం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్తారు.

**డైవర్షన్ కోసమే నోటీస్ డ్రామా**

కాంగ్రెస్ వైఫల్యాలు, స్కామ్‌లు, ఆరు గ్యారెంటీలు, హామీలపై ప్రశ్నిస్తున్నందుకే తనతో పాటు కేటీఆర్‌ను ప్రభుత్వం టార్గెట్ చేసి విచారణల పేరిట ఇబ్బందులకు గురిచేస్తున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. గురువారం మెదక్ పట్టణంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. బొగ్గు స్కామ్‌పై సమాధానం చెప్పే దమ్ములేకనే సీఎం రేవంత్‌రెడ్డి నోటీసుల డ్రామా ఆడుతున్నారని విమర్శించారు.పాలనలో వైఫల్యం, కాంగ్రెస్ వరుస స్కామ్‌ల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే సిటీ నోటీసుల పేరిట రేవంత్ సర్కార్ డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి బావమరిది బొగ్గు స్కామ్‌పై దేశవ్యాప్తంగా జరుగుతున్న చర్చను డైవర్ట్ చేసేందుకే నోటీసులు ఇచ్చా రని



ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా, ఎంతమంది బీఆర్ఎస్ నాయకులను విచారణ పేరుతో వేధించే ప్రయత్నం చేసినా ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసేదాకా కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టమని హరీశ్‌రావు తేల్చి చెప్పారు.


విలేకర్లు కావలెను

సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణా రెడ్డి సంపాదకత్వం,సారథ్యంలో నీతిని వీడకుండా నిజాన్ని కప్పిపుచ్చకుండా ఉన్నది ఉన్నట్లుగా 5యేండ్లుగా నిరాటకంగా వెలువడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన నిఖార్సయిన తెలుగు డిజిటల్ దినపత్రిక వాస్తవం మీడియాకు ఖాళీల మేర విలేకర్లు కావలెను




వివరాలకు..
9618616110
8074124190

వాస్తవం డెయిలీ.ఇన్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక

రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు
రాజకీయ,
ఆర్థిక,సామాజిక,సాహిత్య
వ్యాసాలతోపాటు
ఇతర వార్తల కవరేజీ
సమాచారాన్ని పంపడానికి
ఆహ్వానం
8074124190
9618616110







మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు

Manasani Krishna Reddy